ప్రజాశక్తి
ఆదివారం 27 నవంబర్ 2022
5

అల్లూరి సీతారామరాజు

తూనికల్లో ప్రమాణాలు పాటించాలి

- జెసి శివ శ్రీనివాసు

ప్రజాశక్తి-పాడేరు: రేషన్ షాపులలో కొలతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు డీలర్లను ఆదేశించారు. శుక్రవారం పాడేరు మండలం సుంద్రుపుట్టు చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, చౌక ధరల దుకాణాల నిర్వాహకులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చౌక ధరల దుకాణంలో నిల్వ ఉన్న స్టాక్‌ను జెసి పరిశీలించారు. పిఎంజికెఏవై ఉచిత బియ్యం పంపిణీపై ఆరా తీశారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గణేష్ కుమార్, పౌర సరఫరాల ఉప తహసిల్దార్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు చేస్తున్న జెసి

ఇళ్ల పట్టాల అమ్మకంపై ధ్వజం

- రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని జెడ్‌పి సమావేశంలో సభ్యుల సూచన
- గైర్హాజరైన అధికారులకు నోటీసులివ్వాలన్న మంత్రి అమర్‌నాథ్
- పాఠశాలల పరిశీలనకు అభ్యంతరం చెప్పే హెచ్‌ఎంలపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు సంబంధించి పట్టాల అమ్మకాలపై జెడ్‌పి సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. అమ్మకం చేసిన పట్టాలను రద్దుచేసి, అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని సూచించారు. పట్టాల అమ్మకాలపై పలువురు సభ్యులు చేసిన ప్రస్తావనపై ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్పందించారు. పట్టాలు అమ్ముకొనేవారి పట్టాలు రద్దుచేసి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఇళ్ల పట్టాల అమ్మకాలు, ఉపాధి హామీ నిధుల దుర్వినియోగం, పనులు జరగకుండా బిల్లులు చెల్లింపు, పాఠశాలల పరిశీలనకు ఏజెన్సీలో ప్రాధానోపాధ్యాయుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు ప్రస్తావించారు. ఇళ్ల పట్టాల అమ్మకాలు జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్సీ మాధవ్, నర్సీపట్నం జెడ్‌పిటిసి రమణమ్మ సహా పలువురు ప్రస్తావించడంపై ధర్మశ్రీ కలుగజేసుకొని ఇళ్ల పట్టాలు అమ్మకాలు జరిగిన వాటిని రద్దు చేసి అర్హులకు అందజేయాలని అన్నారు. దీనిపై విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ స్పందిస్తూ ఇళ్ల పట్టాల అమ్మకాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. అనర్హులకు మంజూరుచేసిన ఇళ్ల పట్టాలను రద్దు చేయాలని బుచ్చెయ్యపేట జెడ్‌పిటిసి రాంబాబు కోరారు. పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో రవాణా ఖర్చులను దృష్టిలో పెట్టుకొని ఇళ్ల విలువను రూ.1.80 లక్షల నుంచి నాలుగు లక్షలకు ప్రభుత్వం పెంచాలన్నారు.

ఎన్ఎబి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని రాంబిల్లి జెడ్‌పిటిసి నాగరాజు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ బొడ్డేడ ప్రసాద్ కోరగా మంత్రి అమర్‌నాథ్ స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రస్థాయి అధికారిని నియమిస్తామని సిఎం జగన్మోహన్‌రెడ్డి చెప్పినట్లు తెలిపారు. గొర్రెలు, మేకలు పెంపకందార్ల సహకార సంఘం జిల్లా ఛైర్మన్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల కోసం షెడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు.

మంత్రి అమర్‌నాథ్ ఆగ్రహం

అనుమతి తీసుకోకుండా జిల్లా పరిషత్ సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆదేశించారు. గృహ నిర్మాణాలపై చర్చ జరుగుతున్నప్పుడు అనకాపల్లి హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సమాధానం చెప్పాలని మంత్రి అమర్‌నాథ్ పిలిచారు. ఆయన సమావేశానికి రాలేదని చెప్పడంతో మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం లేకుండా సమావేశానికి రాని అధికారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. పాఠశాలల పరిశీలనకు లోపలకు అనుమతించడంలేదని ఏజెన్సీకి చెందిన పలువురు జెడ్‌పిటిసి సభ్యులు ప్రస్తావించడంపై మంత్రి తీవ్రంగా స్పందించారు. పాఠశాలల పరిశీలనకు అభ్యంతరం చెబుతున్న ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు.

బడ్జెట్ ఇలా..

ప్రతిపాదిత జిల్లా పరిషత్ 2022-23 సవరణ బడ్జెట్ ప్రకారం ఆదాయం రూ.1155 కోట్లు, వ్యయం రూ.1143 కోట్లు, 2023-24 అంచనా బడ్జెట్‌లో ఆదాయం రూ.982 కోట్లు, వ్యయం రూ.980 కోట్లను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర సమావేశంలో ప్రవేశపెట్టారు. సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, జిల్లా పరిషత్ సిఇఒ పి.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గృహ, రహదారుల నిర్మాణాలకు అనుమతివ్వాలి

సిపిఎం జెడ్‌పిటిసి గంగరాజు

పెదబిడ్డ పంచాయతీలో గ్రామకంఠం లేక పోడుభూముల్లో ఇళ్లు కట్టుకుంటున్న గిరిజనులను అటవీ శాఖాధికారులు వేధించకుండా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులివ్వాలని సిపిఎం అనంతగిరి జెడ్‌పిటిసి గంగరాజు అన్నారు. గృహ, రోడ్ల నిర్మాణాలకు అనుమతులివ్వకపోవడం వల్ల పనులు జరగడం లేదన్నారు. రహదారులు నిర్మించకుండానే రోడ్డు నిర్మించినట్లు చూపించి రూ.8 కోట్లు డ్రా చేసిన అధికారులపై చర్యలు తీసుకొని, వాటిని తిరిగి రాబట్టాలన్నారు. విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ పెంచి విద్యార్థులకు విద్య అందించేలా చూడాలన్నారు. వెంకయ్యపాలెం పాఠశాలను చిలకలగెడ్డ పాఠశాలల్లో విలీనం చేయడం వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వెంకయ్యపాలెంలో పాఠశాలను పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న గంగరాజు

సర్వే వివరాలు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

పోలవరం నిర్వాసితులకు అన్యాయం జరగదు

- సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని పోలవరం నిర్వాసితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరిగిందని సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. రామవరం, రామవరం పాడు గ్రామాల సమస్యలపై కలెక్టర్ చర్చించి సర్వే వివరాలు తెలియజేస్తామని వివరించారు. శనివారం ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం ద్వారా లభించే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. సర్వే వేసిన బౌండరీలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, స్థానిక ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శుభం బన్సలే

ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - రంపచోడవరం

మండలంలోని భూపతిపాలెం పరిధి గాంధీనగరం ఆర్ అండ్ ఆర్ కాలనీని సబ్ కలక్టర్ శుభమ్ బన్సలే శనివారం సందర్శించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఇంటి పట్టాలు ఇచ్చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, బోరు, షెడ్డు నిర్మించాలని ఎంపీటీసీ తుర్రం వెంకటేశ్వరు దొర సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట హౌసింగ్ డిఈ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఇన్‌ఛార్జి తహశీల్దారు ఉన్నారు.

పోటెత్తిన పర్యాటకులు

ప్రజాశక్తి-అనంతగిరి: ప్రముఖ పర్యాటక కేంద్రాలకు పర్యాటకులు పోటెత్తారు. శనివారం విదేశీ, ఇతర ప్రాంతాలకు చెందిన అనేకమంది బొర్రా గుహలు, కటికి, తాడిగుడా, చిట్టంపాడు, డమ్ముకు, సుంకరమెట్ట యు పాయింట్‌లతో పాటు అనంతగిరి కాఫీ ప్లాంటేషన్‌లో పర్యాటకులు సందడి చేశారు. అనంతగిరి, బిసుపురం, సుంకరమెట్ట ప్రాంతాలలో శనివారం ఉదయం తెల్లవారు జాము నుండి సాయంత్రం వరకు వాహనాల రద్దీ ఏర్పడింది. జలపాతాలు, ఘాట్ రోడ్ యు పాయింట్‌లో కుటుంబ సమేతంగా సెల్ఫీలు దిగుతూ కేరింతలు కొట్టారు.

అరకులోయ: పర్యాటక కేంద్రమైన అరకులోయలో శనివారం పర్యాటకులు వేల సంఖ్యలో తరలి రావడంతో సందర్శిత ప్రాంతాలన్నీ కిటకిటలాడాయి. గిరిజన సాంస్కృతిక మ్యూజియంలో శనివారం రాత్రి సందడి నెలకొంది. పర్యాటకులు ఒకే సారి తరలిరావడంతో అరకులోయ మ్యూజియం ప్రాంతం ఒక్కసారి గా జన సందోహంతో కిక్కిరిసి పోయింది. పోలీసులు ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సందర్శిత ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా సిఐ జిడి బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. పద్మావతి గార్డెన్, గిరిజన మ్యూజియం, డుంబ్రిగుడ చాపరాయి జలపాతంలో ప్రవేశ టికెట్ల రూపంలో లక్షల్లో ఆదాయం సమకూరింది.

అనంతగిరి మండలం డముకు వ్యూ పాయింట్ వద్ద పర్యాటక తాకిడి

నాడు - నేడు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ముంచంగిపుట్టు: మండలంలోని కీలగాడ గ్రామ పంచాయతీ రాయిపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు రెండో విడతలో భాగంగా రూ.38 లక్షలు మంజూరు కావడంతో భవన నిర్మాణాలకు సర్పంచ్ కె.శివశంకర్ శంకుస్థాపన చేశారు. సర్పంచ్ శివశంకర్ మాట్లాడుతూ, త్వరితగతిన భవన నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్దేశ్వరరావు, విద్యా కమిటీ ఛైర్మన్ పి.విజయకుమారి, వి.లక్ష్మణరావు, వి.రామకృష్ణ, పి.కామేశ్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున సర్పంచ్

మాట్లాడుతున్న చిన్నయ్యపడాల్

చిన్న తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

ప్రజాశక్తి-పాడేరు: గిరిజనుల జీవనాధారమైన అటవీ వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా చిన్న తరహా కుటీర పరిశ్రమలను నెలకొల్పాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ ప్రభుత్వానికి సూచించారు. పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివృద్ధి సాధ్య మౌతుందన్నారు. సిఐటియు చింతపల్లి 5వ మండల మహాసభ స్థానిక గిరిజన భవన్లో పెంటమ్మ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, అల్లూరి జిల్లాలో పండే పంటలతోనే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అరుకు, పాడేరు, చింతపల్లి కేంద్రాలలో ఈ పరిశ్రమలు నెలకొల్పితే వందలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కాఫీ, మొక్కజొన్న, పసుపు వంటి పంటలకు పొడి ప్యాకింగ్ చేసి ఎగుమతి చేయవచ్చని అన్నారు. అటవీ ఫల సాయాలు అడ్డాకులు, చింతపండు వంటి పరిశ్రమలు కూడా పెట్టవచ్చని కోరారు. ప్రభుత్వ స్కీములలో పని చేస్తున్న కార్మికులందరికీ రూ.26 వేల కనీస వేతనం ఇచ్చేంత వరకు పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు. అసంఘటితర కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పద్మ, వేములపూడి రామకృష్ణ, కిలో సింహాచలం, సాగిన చిరంజీవి, మండలంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

గిట్టుబాటు కాని అడ్డాకులు

ప్రజాశక్తి- హుకుంపేట: ఆదివాసులు సేకరించే అడ్డాకులకు గిట్టుబాటు ధర లభించక పోవడంతో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం వారపు సంతకు అమ్మకానికి అడ్డాకులను గిరిజనులు తీసుకు వచ్చారు. అడ్డాకులు కట్ట రూ.300 నుంచి400 వరకు ధర పలకడంతో రవణా ఖర్చులకే సరిపోతుందని రైతులు వాపోయారు. కనీసం కనీసం కావిడి రూ.1000 నుంచి 1500 కొనుగోలు చేస్తే తము కష్టానికి ఫలితం వస్తుందని రైతులు తెలిపారు. గిట్టుబాటు ధర కల్పిస్తే తాము ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని రైతులు అన్నారు. అడ్డాకులకు ధర లేకపోవడంతో రైతులు నష్టపోయారు. గత్యంతరం లేక రూ.300 నుంచి 400లకు అమ్మకాలు జరిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

సంతకు అడ్డాకులు తీసుకొచ్చిన గిరిజనులు

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్

ప్రజాశక్తి-చింతూరు

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. ఎపి వాలంటరీ హెల్త్ వర్కర్స్ (ఆశా) యూనియన్ మండల 3వ మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ వారికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 46 కార్మిక చట్టాలను మార్పు చేసి పెట్టుబడి దారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్స్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం మద్దత్తు ఇవ్వడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్స్ యూనియన్ రంపచోడవరం జిల్లా ప్రథమ మహాసభ డిసెంబర్ 8న రంపచోడవరంలో జరుగుతుందని, దీనిన జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న సిఐటియు నేత వెంకట్

నూతన కమిటీ ఎన్నిక

మండల మహాసభలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, బీరబోయిన దారేశ్వరి, సహాయ కార్యదర్శులుగా పైడితల్లి, మడకం రాములమ్మ, దుర్గ, ఉపాధ్యక్షులుగా వీరమ్మ, ముత్తమ్మ, రాములమ్మ, కోశాధికారిగా ముత్తమ్మ, 11 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్, సహాయ కార్యదర్శి బీరబోయిన దిలీప్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, ధారేశ్వరి

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని జడ్డంగి రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు 90 శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు, ఎరువులు అందజేసినట్లు చెప్పారు. ఇప్పుడు రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తూ మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారీలకు, ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం విక్రయించి మోసాలకు గరికావద్దని హితవుపలికారు. అనంతరం రాజవొమ్మంగిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి 99 క్వార్టర్స్ రహదారి చివరివరకు రూ.20 లక్షలు ఎంపిపి నిధులతో మంజూరైన 400 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పిటీసీ ఒడుగుల జ్యోతి, సొసైటీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి, రాజవొమ్మంగి సర్పంచులు కొంగర మురళీకృష్ణ, గొల్లపూడి రమణి, వైస్ ఎంపీపీలు సిహెచ్ సత్య చంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, ఎంపిటిసి కనిగిరి దుర్గా, కో ఆప్షన్ సభ్యులు కామేష్, వైసీపి నాయకులు డి నాగు, ఎం గణలక్ష్మి, సిహెచ్ శివ, బి వెంకటరమణ పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజవొమ్మంగి సీఐ ఆర్ రవికుమార్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి ఎస్సై టీజీ నరేంద్ర ప్రసాద్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బూదరాళ్ల సచివాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -కొయ్యూరు : మండలంలోని బూదరాళ్ల గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో స్పందన నిర్వహించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాంబాబుకు నివాళి

ప్రజాశక్తి- కొయ్యూరు : మండలంలోని నల్లగొండ గ్రామంలో సిపిఐ నాయకులు జంపా రాంబాబు 5వ వర్ధంతి శనివారం నిర్వహించారు. రాంబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, మండల కార్యదర్శి ఇరువాడ దేముడు, మాదల సత్యనారాయణ, ఇరువాడ సత్యవతి, కూడా కొండమ్మ, సుమర్ల రామారావు, నానాజీ, రాజుబాబు, అన్నపూర్ణ,పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న ఐద్వా నేతలు, మహిళలు

మహిళలపై హింసను వ్యతిరేకిస్తూ ప్రదర్శన

ప్రజాశక్తి-చింతూరు

మహిళలపై జరుగుతున్న హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఐద్వా మండల కార్యదర్శి ముర్రం రంగమ్మ కోరారు. మహిళలపై ఇంట్లో, పని ప్రదేశాలలో హింస, వేధింపులను వ్యతిరేకిస్తూ మండలంలోని ఏడుగురాళ్లపల్లిలో శనివారం ఐద్వా ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు చట్టాలను అమలు జరపకపోవడంతో పసి పిల్లల నుంచి పండు ముసలి వాళ్లపైనా అత్యాచారాలు జరుగుతున్నాయని తెలిపారు. అత్యాచారం కేసు కింద జైలుకు వెళ్లిన వారికి విడుదల చేస్తుంటే మహిళలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. మహిళలు చైతన్యమై హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు మల్లం సుబ్బమ్మ, మడకం గిరిజ, సోడే సిన్నమి, సవలం జయ, పోడియం రాజమ్మ, కారం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం జిల్లా మహాసభపై ప్రచారం

ప్రజాశక్తి - రంపచోడవరం

ఈ నెల 28న రంపచోడవరంలో జరుగుతున్న గిరిజన సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పిలుపునిచ్చారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి తీగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం రంపచోడవరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రంపచోడవరం కేంద్రంగా 11 మండలాల పరిధిలో గిరిజన సమస్యలపై జిల్లా మహాసభ నిర్వహిచడం జరుగుతుందని చెప్పారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘం పని చేస్తుందని తెలిపారు. గిరిజనుల హక్కులు కాపాడాలంటే ఉద్యమాలు చేయాలన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

చింతూరు : గిరిజన సంఘం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి కారం నాగేశ్వరావు కోరారు. శనివారం ఏర్పాటుచేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, గిరిజనుల మీద చిన్న చూపు చూస్తున్నాయని తెలిపారు. జిఓ నెంబర్ 3ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాండ్రు నాగార్జున్, కమిటీ సభ్యులు కుర్సం బ్రహ్మయ్య, శ్రీకాంత్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామారావు

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు : సిఐ

ప్రజాశక్తి-అరకులోయ :ప్రముఖ పర్యటక కేంద్రమైన అరకులోయలో ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు అరకులోయ సిఐ జీడి బాబు అన్నారు. ప్రస్తుతం పర్యాటక సీజన్ కావడంతో వాహనల రాకపోకల రద్దీ పెరిగిందని, ఈ నేపథ్యంలో పర్యాటకులు, స్థానికులు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పద్మాపురం జంక్షన్‌లో వాహనాలను సీఐ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వాహన చోధకులు స్పీడ్ లిమిట్ పాటించి, లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. సామర్థ్యానికి మించి బైకులు, ఇతర వాహనాల్లో ప్రయాణం చేస్తే చర్యలు తప్పవన్నారు. పర్యాటకులు ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా టెంట్స్ వేసుకుని కాలయాపన చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అరకులోయలో లాడ్జిల యజమానులు పర్యాటకుల బేగులను ముందుగానే చెక్ చేసి వారికి సంబంధించిన వివరాలు తీసుకోవాలన్నారు.

హుకుంపేట:వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై బి.సతీష్ కుమార్ హెచ్చరించారు. శనివారం వారపు సంత బాకూరు ఉప్ప జంక్షన్‌లో తనిఖీలు చేపట్టారు. రికార్డులు పరిశీలించి సక్రమంగా లేని పలువురు వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాలకు గురై కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని తెలిపారు. మద్యం తాగి నడిపితే కఠిన చర్యల తప్పవని హెచ్చరించారు. వాహన పత్రాలు కలిగి ఉండి, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

విఆర్ఒలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు:మండల వ్యాప్తంగా చేపడుతున్న భూముల రీ-సర్వేలో పలు పంచాయతీల్లో పట్టాదారులకు సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడం తగదని, ఈ విషయమై వీఆర్ఓలపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గల్లెల నారాయణ, ఎంఎం శ్రీనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గిరిజన సంఘం నాయకులు స్థానిక తహశీల్దార్ నర్సమ్మకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ, మండలంలోని కర్రిముఖిపుట్టు గ్రామ సచివాలయ వీఆర్వో గ్రామాల్లో చేపడుతున్న భూముల రీ-సర్వేలలో అవకతవకలకు పాల్పడుతున్నారని, ఒకరి భూమి మరొకరికి బదలాయింపు చేస్తున్నారన్నారు. పట్టాదారునికి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా భూముల రీ-సర్వేలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టాదారుని అనుమతి లేకుండా భూముల రీ సర్వే చేస్తున్న వీఆర్వోపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు, మొక్కపుట్, తాంగుల గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.బీమరాజు, కె.త్రినాథ్, జి.జీనబందు, డోంబ్రు పాల్గొన్నారు.

బిసి స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -పాడేరు: రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 60 పోస్టులకు, గ్రూప్ 4, గ్రేడ్ 3 మెయిన్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా రాజమహేంద్రవరంలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ సాధికారిత అధికారి కే.రాజేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలం 2 నెలలు ఉంటుందన్నారు.ఎంపికైన అభ్యర్థులకు డిసెంబర్ ఒకటవ తేదీనుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు. మెయిన్స్ కు అర్హత సాధించిన బి.సి, ఈ.బి.సి, ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు ఆఫ్ లైన్ ద్వారా వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రం రాజమహేంద్రవరంకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- పెదబయలు : స్థానిక ఆంధ్ర, ఒడిశా సరిహద్దు మత్స్యగెడ్డ వంతెన సమీపంలో శనివారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహం లభించింది. సుమారు 25 ఏళ్ల వయసు కలిగిన యువతీగా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహం ఏ ప్రాంతానికి చెందిందో అంతు చిక్క లేదు.

విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-అరకులోయ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు 21 రోజుల పాటు నిర్వహించిన దీక్షరాంబ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ రంగాల నిష్ణాతులైన వక్తలతో, కళాశాల అధ్యాపకులతో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వైస్ ప్రిన్సిపల్ కె.పద్మలత, కమిటీ సభ్యులు పి.సుందరి రాణి, హిందీ లెక్చరర్ జిఆర్ యన్ ఎస్ సుజాత ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అరకులోయ సిఐ జీ దేముడు బాబు పాల్గొని విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ అంశాలపై అవగాహన కల్పించారు.అడ్వాకేట్ జ్యోతి కోటేశ్వర రత్నం న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ సాయి నవీన్

ప్రజాశక్తి-పాడేరుటౌన్:రాజ్యాంగ పీఠికను ఆమోదించిన రోజును పురస్కరించుకునివ ఐటిడిఎ అధికారులు బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. శనివారం ఐటిడిఎ కార్యాలయంలో రాజ్యాంగ పీఠిక దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎపిఒ (పిటిజి) ఎం.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాజ్యాంగ పీఠికలోని అంశాలను వివరించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ పీఠికను ఆమోదించగా, జనవరి 26 1950 నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ డిడి ఐ.కొండలరావు, ఇఇ డివిఆర్ఎం రాజు, ఐటిడిఎ పరిపాలనాధికారి హేమలత, సమాచార శాఖ డిపిఆర్ఒ రాములు, టిడబ్ల్యూ డిడి కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు టౌన్: రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా కేంద్రం పాడేరులో బామ్ సెఫ్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. బామ్ సెఫ్ నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ ర్యాలీలో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎంపిడిఒ సాయి నవీన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆర్ టిసి కాంప్లెక్స్ నుంచి సినిమా హాల్ మీదుగా పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. రాజ్యాంగ విశిష్టతను పలువురు వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో బామ్ సెఫ్ ప్రతినిధులు భీమ్ సుందర్, వేణుగోపాల్, గోపి, మేనక, రమేష్, మంజుల, శాంతి, కవిత, వివి రమణ, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు ముఖి శేషాద్రి, కోటి జయప్రసాద్, మోరి జాన్, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగూడ:భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కండ్రుం పంచాయతీ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి స్థానిక సర్పంచ్, సర్పంచ్ పోరమ్ మండల అధ్యక్షుడు కిముడు హరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచంలోనే భారత రాజ్యాంగం చాలా గొప్పదని చెప్పారు. కుల, మతాలకు, మతవిద్వేషాలకు తావు లేకుండా అందరికీ సమాన ప్రాధాన్యత కల్పిస్తూ భారత రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఎస్.ఆనందరావు, వార్డు సభ్యులు బలరాం, ఎం కృష్ణ, పి.శోభన్‌బాబు, పి.దాసుబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు:మండలంలో బొండాపల్లి పంచాయతీ కేంద్రంలో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిటపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, సర్పంచ్ బోండా చిట్టీ, ఉపసర్పంచ్ అప్పలరాజు, ఎంపీటీసీ పూర్ణారావు, నాయకులు గంపరాయి, సూరయ్య, బోండా భాస్కర్, రాజారావు, కొండలరావు, వాలంటీర్లు పాల్గొన్నారు

ముంచింగిపుట్టు:-మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం వద్ద గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు నారాయణ, ఎంఎం శ్రీను సమక్షంలో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. గిరిజన సంఘం నేత నరసయ్య మాట్లాడుతూ, రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. గిరిజన సంఘం అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి భీమరాజు, లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్, జీనబంధు, కొండలరావు పాల్గొన్నారు.

పాడేరు టౌన్: రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగుతోందని, ఇదేం కర్మ మన రాష్ట్రానికి? అని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పాత బస్ స్టాండ్ అంబేద్కర్ సెంటర్‌లో టిడిపి నేతలు శనివారం రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి చేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రొబ్బి రాము, కోడా వెంకటసురేష్, గబ్బాడ సింహాచలం, శివకుమార్, జగదీష్, రాధాకృష్ణన్, గిరి, శంకర్, వెంకటకుమారి, ముక్కల రమేష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: రాజ్యాంగం చట్టాలను తుంగలో తొక్కి వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విమర్శించారు. భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కాశీపట్నంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో చట్టాలు, హక్కులను వైసిపి ప్రభుత్వం దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు.ప్రభుత్వానికి రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి. అబ్రహం, టిడిపి మండల నాయకులు బుజ్జిబాబు. ఆనంద్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు

ఫోటోరైట్‌అప్,,%తీయఒఎ%01,, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి తదితరులు

రాజవొమ్మంగి : భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు కృషి చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించబడిన భారత రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు.

చింతూరు : స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి చింతూరు సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ అసితోష్ శ్రీవాత్సవ, ఏఓ రాజ్ కుమార్, సిఎంఓ సత్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతూరు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్నమాణిక్యం, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రంపచోడవరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఎంపిపి బంధం శ్రీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, వంశి కుంజం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యూరు : స్థానిక ఏపీఆర్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకూ తెలియజేశారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ టివిఎం.మోహన్, వార్డెన్ రమేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ కిముడు హరి

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-డుంబ్రిగూడ:-కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలోని వెలుగు ప్యాక్ హౌస్ వద్ద శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు ఆధ్వర్యంలో మండల మహాసభ నిర్వహించారు. సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ, కార్మికులు పనిచేసే చోట మౌలిక సౌకర్యాల కల్పన, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, కార్మిక హక్కులు పరిరక్షణకై సిఐటియు నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. కాంట్రాక్టు, ఔట్సోరింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు రూ 26వేల కనీస వేతనం, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. డిశంబర్ 20, 21న జరిగే అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ మహాసభకు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పి బాలదేవ్, నాయకులు పి.సురేష్ కుమార్, పి సత్యనారాయణ, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, ఐకెపి, ఉపాధి హామీ, భవన నిర్మాణ, ఎలక్ట్రికల్, గ్రామ సేవకులు, హాస్టల్ వర్కర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా బాలకృష్ణ, కొండమ్మ

మండల కేంద్రంలో శనివారం సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా టీ.బాలకృష్ణ, కే.కొండమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానంతో పని చేస్తున్న కార్మికులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వారు చెప్పారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ

పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-విఆర్.పురం

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగతనాలు జరుగుతున్న పట్టించుకోకుండా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. నామమాత్రపు విచారణతో దొంగలు ఎలా దొరుకుతారన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు పని చేయడం లేదని, వాటి పనితీరును ఎవరూ పరిశీలించడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి కారం లక్ష్మి, రేఖపల్లి, శ్రీరామగిరి సర్పంచ్‌లు పూనెం సరోజిని, పులి సంతోష్ కుమార్, చిన్నమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కొయ్యూరు : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల మహాసభ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.జీవన్ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పాంగి రమేష్, జి.ప్రశాంత్, ఆఫీసు బేరర్స్‌గా వి.విజయ్ కుమార్, కె.చంటి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కె.కార్తీక్, గిరిజన సంఘం నాయకులు ఎస్.సూరిబాబు, సిఐటియు నాయకులు వై.అప్పల నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాకుండా అడ్డుకొని తీరుతామని ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 604వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం బిజెపికి వంత పాడే విధంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులను ప్రధాని వద్దకు తీసుకువెళ్లి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించవలసిన బాధ్యతను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు.

ఓటర్ల నమోదు సక్రమమేనా ?

పోలింగ్ బూత్‌లవారీ జాబితా తనిఖీ చేశారా ?
ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై సర్వత్రా వెల్లువెత్తుతున్న సందేహాలు
అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో విస్మయంగొలిపే ఘటనలు వెలుగులోకి..

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్‌సి ఎన్నికల కోసం తాజాగా జరిగిన ఓట్ల నమోదు ప్రక్రియ అంతా సజావుగా సాగిందా.. ? అంటే పలుచోట్ల సక్రమంగా జరగలేదన్నది వాస్తవాలతో తేటతెల్లమవుతోంది. ఎన్నికలంటేనే కులం, ధనం, ప్రాంతం, అధికారం - ఈ ప్రాధాన్యతల ప్రాతిపదికపైనే ఉంటాయన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పట్టభద్రుల ఓట్లు విషయంలోనూ ఈ ఆనవాళ్లు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. 'అధికార' పట్టు కనిపిస్తోంది. ఓట్ల నమోదుకే రూ.కోట్లు ఖర్చు చేశారన్న ఆరోపణలు రాష్ట్రంలోని పలుచోట్ల అధికార పార్టీ అభ్యర్థులపై ఇప్పటికే ఉన్నాయి. అధికార యంత్రాంగాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకుని ఈ తంతును నడిపిస్తారనడంలో ఎలాంటి శషబిషలూ లేవు. ఓట్ల నమోదుకు సంబంధించి నవంబర్ 7న ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఒకేసారి 80 వేలకు పైచిలుకు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల్లో కొన్ని బూత్‌ల్లో ఈ ఓటర్ల నమోదు ప్రక్రియను చూస్తే విస్మయం కలుగుతోంది.

ఒకరి పేరే...డబుల్...త్రిబుల్ ఎన్‌రోల్‌మెంట్

అనకాపల్లికి చెందిన 195 బూత్‌లో ఓటరు జాబితాను పరిశీలిస్తే.. ఈ బూత్‌లో 1489 ఓట్లలో రెండు సార్లు తమ ఓటును నమోదు చేయించుకున్న వారు 35 మంది దర్శనమిచ్చారు. మూడు సార్లు నమోదైన వారు ఇద్దరుండగా, నాలుగుసార్లు ఒక వ్యక్తి నమోదు అయ్యాడు. విశాఖ జిల్లాకు సంబంధించి 210 బూత్ నెంబరునుగనక చూస్తే 20 మంది పట్టభద్రులు రెండు సార్లు ఓటు నమోదు చేసుకోగా, ఒక వ్యక్తి పేరు మూడు దఫాలు ఓటరుగా, నాలుగు సార్లు ఒక వ్యక్తి వివరాలు ఓటరుగా నమోదయ్యాయి. ఇవి కేవలం రెండు బూత్‌లలో చోటుచేసుకున్న వ్యవహారాలు మాత్రమే. అన్నిచోట్లా బూత్‌లలో ఈ తనిఖీ జరిగితే పరిస్థితి ఎలా ఉంటుంది ? అధికారులు ఎందుకు పరిశీలన చేయలేదు.. తెలిసి మౌనం దాల్చుతున్నారా ? ఒత్తిడులేమైనా ఉన్నాయా ? అన్న విషయాలు తేలాల్సి ఉంది. ఆధార్ నెంబరు చాలా వరకూ ఓటర్ల నమోదు సందర్భంగా వెల్లడించడం తెలిసిందే. దీని ప్రకారమైనా చెక్ చేసి ఉంటే డబుల్, త్రిబుల్ ఎన్‌రోల్‌మెంట్ బయటపడేది. అలాగే ఓటర్లకు ఓటు వేసే ప్రదేశాలను ఎంపిక చేసిన తీరూ అనుమానాస్పదంగానే ఉంది. పిన్‌కోడ్‌ల ప్రకారం ఏ ప్రాంతంలో వారికి అక్కడే బూత్‌లలో ఓటు వేసే అవకాశం కల్పించాలి. కానీ పిన్‌కోడ్ ఒకచోట ఓటు కేటాయించింది మరోచోట.. ఈ తరహా వ్యవహారాలూ ఓటర్ల నమోదులో చోటుచేసుకున్నాయి. ఓటింగ్ రోజున ఓటర్లు గగ్గోలు పెట్టకముందే సాంకేతిక పరిజ్ఞానంతో దీన్ని గుర్తించి సరిచేయాలన్న డిమాండ్ పలువురి నుంచి వినిపిస్తోంది.

ఎన్నికల అధికారులు ఏమంటున్నారు ?

ఒకే వ్యక్తి పేర డబుల్, త్రిబుల్ ఓటు ఎంట్రీలపై కలెక్టరేట్‌లోని ఓ అధికారి 'ప్రజాశక్తి'కి వివరణ ఇస్తూ... అవన్నీ సరిచేసి జాబితాలు సిద్ధం చేశామని, ఒకవేళ ఫిర్యాదుల్లాంటివి వస్తే సరిచేస్తామని తెలిపారు. వార్డుల్లో నమోదు ప్రక్రియ జరిగినప్పుడు ఈ తరహా ఎంట్రీలు వ్యక్తులు, సంస్థలు, తమకు తెలిసిన నాయకులు, అధికారులకు ఒకే వ్యక్తి పలు దఫాలుగా ఇచ్చి ఉండొచ్చు ? అని తాము భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోపక్క ఓట్ల విషయాలు కచ్చితమా ? కాదా ? అన్నది తేలాలంటే శాస్త్రీయ పద్ధతిలో పరిశీలనా ప్రక్రియ జరగాల్సిందేనని పలువురు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

2,43,903 మంది ఓటర్లుగా నమోదు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఈ నెల 23 వరకూ నమోదైన ఓటర్ల తుది వివరాలను శనివారం సాయంత్రం అధికారులు విడుదల చేశారు. ఇప్పటి వరకూ ఉత్తరాంధ్రలో 2,43,903 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు.

క్రీడల్లో రవ్వలగుడ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అరకులోయ:ఈ నెల 19, 20 తేదీల్లో విశాఖ నగరంలో జరిగిన జెజిడి గిరిజన గౌరవ దినోత్సవం-2022 రాష్ట్ర స్థాయి ఐటిడిఎల స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో భాగంగా ఖోఖోలో రవ్వలగుడ జిటిడబ్ల్యూఎహెచ్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి ప్రవీణ్ కుమార్ ద్వితీయ బహుమతి సాధించాడు. డుంబ్రిగుడ మండలంలో జరిగిన మండల స్థాయి 55వ నేషనల్ లైబ్రరీ వీక్ సెలబ్రేషన్ పోటీలలో ఈ పాఠశాల విద్యార్థులు వ్యాసరసన పోటీలో వినాయక్ నాయుడు ప్రథమ బహుమతి, ప్రవీణ్ ప్రకాష్ ద్వితీయ బహుమతి కైవశం చేసుకున్నారు. ఈ విషయాన్ని రవ్వలగుడ పాఠశాల ప్రిన్సిపల్ హెచ్ పి కెందు తెలిపారు. చిత్రలేఖనంలో కె. మోహన్‌దాస్ ప్రథమ స్థానం, పి.కాసినాథ్ ద్వితీయ స్థానం సాధించారు. వారిని ప్రధానోపాధ్యాయుడు హెచ్‌పి కెందుతో పాటు, పీడీ ప్రసాద్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

చూడముచ్చటగా ఉన్న కాగితం పూలు

కనువిందు చేస్తున్న కాగితం పూలు

ప్రజాశక్తి-సీలేరు : జీకే వీధి మండలం సీలేరు యుసిఐఎమ్ చర్చిలో బొగినివిల్లా (కాగితం పూలు) మొక్క గులాబీ రంగులో విరబూసిన పూలు కనువిందు చేస్తున్నాయి. వాటి అందచందాలు ప్రజల మన